గోధూళి వేళ.

వయస్సు తెచ్చిన పెద్దరికంతో రిటైరయిన ఆఫీసర్‌లా చేతిలో హాండ్‌స్టిక్‌తో నడుస్తున్నాడు రావు.

చూపులు తీక్షణంగా దేన్నో వెతకటానికి ప్రయత్నం చేస్తున్నాయి.

కళ్ళలో విద్యుత్ ప్రసరించింది.

గుమ్మం దగ్గర వార్ధక్యంలో ఉన్న నిర్మల నిలబడి ఉంది.

వెండి జుట్టుతో, కానీ అంత బొట్టుతో, తెల్ల పట్టుచీరతో హుందాగా, ఎంతో అందంగా ఉంది.

ఆనందపు ఛాయలు ఇరువురి మధ్య ఒక్కసారే ప్రసారమైనాయి, ఒకరి నొకరు చూచుకుంటూ ఉంటే.

రావు మనస్సు గతాన్ని నెమరువేయ సాగింది.

నూనూగు మీసాల యౌవనంతో అడుగు పెట్టే ఓ రోజున నడుస్తూంటే అదే ఇంట్లో నిర్మల ( అప్పట్లో పేరు తెలియదు ) ఇలాగే నిలుచుంది.

సన్నగా వాన కురుస్తూంది.

అంతకుముందు కురిసిన వర్షానికి చిహ్నంగా రోడ్డు కిరువైపులా నీరు నిలిచి ఉంది.

ప్రజల సేవకు చిహ్నమైన ఓ బస్సు వాయువేగ మనోవేగాలతో వచ్చి రావు మీద పన్నీరు చల్లి మరీ ముందుకు వెళ్ళింది.

అసలే రబ్బన్‌తో కలిసిన నీరేమో హోళీ పండుగ రోజుల్లో వసంత వేడుకలు గుర్తుకొచ్చాయి.

ఒక్కసారి విపరీతమైన కోపం వచ్చింది.

ఏం చేయడానికి వీలులేకపోయింది. 'నీకు అందను' అన్నట్లు కనుచూపు మేరలో తప్పించుకు పోయింది బస్సు.

కిలకిలమని — దానిమ్మ గింజలలాంటి పళ్ళ వరసతో కొట్టవచ్చినట్లుగా నవ్వు వినిపించింది.

రావు తల తిప్పి చూశాడు.

తలుపు చాటున నవ్వుతూన్న అమ్మాయి...

రావులో కోపం తారస్థాయి చేరుకొంది.

కాలేజీలో చేరాలన్న ఉత్సాహం రావులో హరించుకు పోయింది.

ఏం చేయలేక తల దించుకుని పరుగు లాంటి నడకతో వానని చెడామడా తిడుతూ ఇంట్లోకి జొరబడ్డాడు.

ఆలోచిస్తున్న రావును పరీక్షగా చూసింది నిర్మల.

అరె! ఎంత మారిపోయారు రావు!

జరిగిపోయిన రోజుల్లో ఒక్క రోజు గుర్తుకొచ్చింది.

కాలేజీ బ్యూటీగా పేరు తెచ్చుకుంది. లాబ్ కెళ్ళివస్తూంటే రావు ఎదురు పడ్డాడు. ఒకరి నొకరు చూసుకున్నారు.

ఇంతలో రావు రుమాలు నోటి కడ్డం పెట్టుకుని 'ప్యూమా' ఇచ్చిన బొమ్మలా గిరగిర తిరుగుతూ నవ్వుతున్నాడు.

నిర్మలలో కోపం తాండవించింది. ఎర్రని బుగ్గలు మరింత ఎరుపెక్కాయి.

ఒక్కొక్కరే రాసాగారు.

ఇంతలో పద్మ అంది: "పెళ్ళి ఇప్పుడే అయ్యిందా!"

"నోర్మూయ్! సంగతేమిటి?" విసుగ్గా అంది నిర్మల.

"నీ బుగ్గలు ..." పద్మ.

"ఊఁ ..." నిర్మల.

నిర్మల అప్పుడు చేతుల వైపు చూసుకుంది.

రెండు చేతులనిండా ఇంకు.

వెంటనే బాత్‌రూమ్ వైపు పరుగు తీసింది.

ఆలోచనలతోనే సిగ్గు వచ్చింది.

రావు నెమ్మదిగా నిర్మల దగ్గరకు వచ్చి "లోపలకు రావచ్చా!" అన్నాడు.

"నిరభ్యంతరంగా. మీకోసం ఈ తలుపులు తెరిచే ఉన్నాయి." వెంటనే సిగ్గుపడింది.

రావు నెమ్మదిగా లోపలికి అడుగు పెట్టాడు.

ఒకప్పుడు గుమ్మం దాటాలంటే భయంవేసేది.

కాలంలో ఎంత మార్పు!

కుర్చీలో కూర్చుంటూ రావు అన్నాడు: "ఎవ్వరూ లేరా!"

"ఉంటే వెళ్ళిపోతారా?"

"ఆ భయం నాకేం లేదు."

"అందుకేగావును కుక్కపిల్ల భౌ మంటే పరుగు పెట్టి వెళ్ళిపోయారు."

"నీ కింకా గుర్తుందా, నిర్మలా!"

"అవి మరిచిపోవటానికి వీలుంటాయా?"

"నిర్మలా!"

"రావ్!"

"కాఫీ తీసుకొస్తా నుండండి." లోపలికి వెళ్ళింది నిర్మల.

రావు మళ్ళీ పాత రోజులు తలుచుకో సాగాడు.

కాలేజీలో ఫంక్షన్ జరుగుతూంది.

రంగు రంగుల తోరణాలతో ఎంతో సందడైన రోజు.

నిర్మల ఫస్ట్ ప్రైజ్ తీసుకుని వస్తూంది.

రావు సెకండ్ ప్రైజ్‌కోసం స్టేజి ఎక్కాడు.

ఇద్దరి కళ్ళు కలుసుకున్నాయి.

ఫంక్షన్ పూర్తి అయిన తరవాత ఇద్దరూ నడుస్తున్నారు.

ఎవ్వరూ లేని రోడ్డు మీద టెలిఫోను తీగెల మెలోడియస్ సౌండ్. మధ్య మధ్య వచ్చి పోయే కార్లు, లారీల హారన్‌లతో ఆనందానికి అవధులు కట్టలేక అమితానందంతో స్వీట్‌గా కబుర్లు చెప్పుకుంటూ ఒకరి దగ్గరకు ఒకరు చేరువయి, మళ్ళీ దూరం — కొంటె చూపులు.

"ఏం ఆలోచిస్తున్నారు, రావూ?" నిర్మల.

"జీవితం బండిచక్రం లాంటిది." రావు.

"క్షణం క్షణం కొలిమిలో కాల్చిన ఇనుములా కరిగిపోతోంది." నిర్మల.

"వయస్సు, అనుభవం, ఆయాసం మినహా మరేమీ మిగల్లేదు."

"కాఫీ చల్లారిపోతోంది." నిర్మల.

"చల్లారిన కాఫీ బాగుంటుంది." రావు.

"పంచదార వేయమంటారా?" నిర్మల.

"ఎక్కువ వద్దని డాక్టరు చెప్పారు—" రావు.

"వాళ్ళు అలానే అంటారు. గడిచి పోయిన రోజుల్ని తేగలరా?" నిర్మల.

"నీ మాటలు మారలేదు." రావు.

"మారవుకూడా! చలిగాలివేస్తూంది. గదిలో కూర్చుందాం."

"మీ శ్రీవారొస్తారేమో!" రావు.

"ఆ భయం అక్కర్లేదు." నిర్మల.

"పిల్లలా?" చిలిపిగా అన్నాడు రావు.

"ఇద్దరు!" సమాధానం ఇచ్చింది నిర్మల.

"ఏం చేస్తున్నారు!" రావు.

"ఒకరి నొకరు చూసుకుంటున్నారు. సరే, నీ కెంత మంది?" నిర్మల.

"ఇద్దరూ!" రావు.

"పెళ్ళిచేశావా?" నిర్మల.

"లేదు. సంబంధం కలుపుకుంటావా?" రావు.

నిర్మల వెళ్ళి గ్రామఫోన్ పెట్టింది. ఆ రోజుల్లో గొప్ప హిట్ సాంగ్. పాడిన వాళ్ళు, నటించిన వాళ్ళు, నిర్మాత అందరూ కీర్తిశేషులైనారు.

ఆ పాట అరిగిపోయినా ఎంతో బాగుంది. శాశ్వతంగా ఆ పాట మనస్సుల్లో నిలిచి ఉంది.

ఆ పాటకోసం గంటలు గంటలు కూర్చుని విన్న రోజులు. ఆ సినిమా ఎన్నిసార్లు చూశారు!

నిర్మలతో పాత రోజులు గుర్తుకు వచ్చాయి.

సముద్రం ఒడ్డున పిచ్చికగూళ్ళు కట్టుకుంటున్నారు.

ఎందరో వచ్చి నవ్వుకుంటూ వాళ్ళ జ్ఞాపకాలను బేరీజు వేసుకుంటున్నారు; వెళుతున్నారు.

మధ్య మధ్య నవ్వులు.

సూర్యుడు తల్లి గర్భంలోకి వెళుతూంటే పూర్ణచంద్రుడు పైకి వస్తున్నాడు.






- కోట కృష్ణమూర్తి

ఉరకలు వేసే నది లాంటిది యౌవనం.

నిర్మలా, రాఘూ చెట్టాపట్టాలు వేసుకుని తోట్లోనూకాడ స్తంభాలను లెక్కిస్తూ ఆనందంగా ఊహాగానాలు అద్భుతంగా చేసుకుంటూ నడుస్తున్నారు.

బాట కిరువైపులా చెట్లు కవాతు చేస్తున్న సైనికులు మంత్రికి స్వాగతం పలకటానికి నిలబడ్డట్టున్నాయి.

గూటికి చేరిన పక్షుల ఆనందంతో వెదుదు జంట ముందుకు కదిలింది.

మబ్బుల్లో మధ్య మధ్య చంద్రుడు దోబూచులాడుతున్నాడు, ఇద్దర్నీ చూడలేక.

పెళ్ళి బాజాలా హారన్ కొడుతూ కార్లు వస్తున్నాయి.

కొత్త జంటకు స్వాగతం పలకటానికి తెలిసిన వాడు కనిపించి చప్పట్లు కొట్టసాగాడు.

నాదస్వరంలో అక్కడో పిట్ట, అక్కడో పిట్ట కూతలు కూస్తున్నాయి.

వాతావరణం మనస్సుకు చాలా ఆహ్లాదంగా ఉంది.

ఇద్దరి మధ్య నిశ్శబ్దం — మళ్ళీ కబుర్లు —

మనస్సులు పండు వెన్నెలలా ఉన్నాయి.

ఇద్దరికో ఏదో చెప్పాలని ఆరాటం.

చెప్పాలని ఉన్నా సిగ్గు చెప్పనివ్వటం లేదు.

పెదాల మీద వణుకు.

రైలు కూతవేసి గమ్యస్థానం చేరుకోటానికి సిద్ధంగా ఉంది.

రిజర్వు ఆగిపోయిన శబ్దం.

సిగ్గుపడ్డారు నూతన వధువుల్లా.

"ఎక్కడ ఉంటున్నావు, రాఘూ?" నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ, అంది నిర్మల.

"ఆఫీసర్‌గా చేసి నిన్ననే పొద్దున్న వచ్చాను — నీకోసం రెక్కలు కట్టుకుని! అదృష్టం బాగుండి ఉన్నావు. నీవు ఏం చేస్తున్నావు?"

"ప్రిన్సిపల్‌గా నిన్ననే ఆర్డర్ తీసుకున్నాను. ఇంతకాలం లెక్చరర్‌గా ఉన్నాను."

"కంగ్రాచ్యులేషన్స్!"

"థాంక్యూ!"

రేడియో వాల్యూమ్ పెంచి నవ్వుతూ— "ఆ రోజా లెంత మధురమైనవి, రాఘూ!" అంది.

"ఉష్! బోర్‌గా ఉంది!"

"ఏమిటి!"

"రేడియో!"

"తీసెయ్యనా!"

"ఊఁ!"

"ఇక్కడ భోజనం చేయకూడదూ?"

"తెలిసే మాట్లాడుతున్నావా?"

"చెప్పాను. నీ కిష్టముంటే చెయ్యి! లేదా లేదు!"

ఆ రోజా ఇద్దరూ ఆఖరిసారి కలుసుకున్నారు. ఇద్దరూ హోటల్లో భోజనం చేస్తూ ఉన్నారు. రాఘు అన్నాడు: "చదువుకోసం రేపే ఊరు వెళుతున్నాను."

"విష్ యు బెస్ట్ ఆఫ్ లక్!"

"థాంక్యూ! నీకేం విచారంగా లేదా?"

"ఎందుకని? మంచి అవకాశం అందరికీ లభించదు. విచారం దేనికి?"

ఒక్కసారి చిన్నబుచ్చుకుని గబగబా తినేయసాగాడు.

"ఊఁ! తీరిగ్గా కలలు కందువుగాని ముందు భోజనానికి లే! ఆకలి మండి పోతోంది. ప్లీజ్!"

డైనింగ్ టేబుల్ దగ్గరకు వెళ్ళారిద్దరూ.

రాఘు కిష్టమైన అప్పడాలు గుట్టగా పేర్చి ఉన్నాయి. పొగలు కక్కుతూ సాంబారు.

నిర్మల చిలిపిగా సాంబారు చేయిమీద పోసింది.

"రాఘూ! ఆలోచనలు కట్టిపెట్టక పోతే సాంబారు ..."

"అదే ఆలోచిస్తున్నాను."

నిర్మల సిగ్గుపడింది.

ఇద్దరు కబుర్లతో అప్పడాలన్నీ పోటీ పడి మరీ తింటున్నారు.

"రాఘ్! నిజం చెప్పు. మనం అనుకున్నవి ..."

"అదే నే అంటున్నాను."

"అప్పుడూ ఇంతే! సూటిగా మాట్లాడవు! కలలన్నీ కల్లలైపోయాయి. ఇప్పుడు విచారించి ప్రయోజనం లేదు."

"నీవు ఎదురుగా ఉంటే కలలన్నీ కళ్ళ ముందు మెదులుతున్నాయి."

"అప్పుడు! ఆ కలల్ని త్రుంచేసి వెళ్ళి పోయావు!"

"నేనా వెళ్ళిపోయింది! నీవేగా వెళ్ళ గొట్టావు?"

"తీరిగ్గా పోట్లాడుకుందాం! ముందు పెరుగు వేసుకో."

"పుల్లగా ఉంది."

"జీవితంలా!" చిలిపిగా, గంభీరంగా కళ్ళు తిప్పుతూ అంది.

"కరెక్ట్! అలా నవ్వకు. ఆ నవ్వే పిచ్చివాణ్ణి చేసింది. "నీ చూపులూ, మాటలూ అవి!"

"ఛా!"

"అంటే రమ్మనమనేగా అర్థం?"

"వచ్చావు కదూ!"

"వచ్చాను. శూన్యమైన మనస్సుతో వెళ్ళాను."

"అర్థంలేని మాటలు."

"అర్థంచేసుకోవటం రాకపోతేసరి!"

"సూటిగా మాట్లాడు!"


హృదయపూర్వక ఉగాది శుభాకాంక్షలు

నానబెట్టిన ఆహార ధాన్యాలను రుబ్బు మెషినులు

(SOAKED FOOD GRAINS GRINDING MACHINES)



* మా మినీ రకం గ్రైండర్లను అమర్చుకొనండి. ఇవి ఇళ్ళలో వాడ కానికి ప్రత్యేకంగా తయారుచేయబడినవి. నెలసరి విద్యుచ్ఛక్తి బిల్లు రు. 2—00 ల లోపునే ఉంటుంది
* హోటళ్ళు, హాస్టళ్ళు, కాంటీన్లకు వేరు వేరు నమూనాలు ఒంటి గ్రైండరుని మరియు జంట గ్రైండర్లని ఉన్నవి.
* ఈ గ్రైండర్లను వ్యాపార నిమిత్తములకుకూడ పెట్టుకొనవచ్చును. వీటితో నిరుద్యోగులు ఇంటివద్ద నుండే మంచి ఆదాయము పొంద గలరు.
* చిక్కు పెట్టకుండ పనిచేసేట్లు మంచి గ్యారంటీతో అమ్మబడుతున్నవి.

మేము కాఫీ గింజల గ్రైండర్లు, రోస్టర్లు, ఉర్లగడ్డ తోలు ఒలుచు మెషిన్లు, వేరుశనగ పొట్టు తీయునవి, మీగడ తీయునవి, ఎలెక్ట్రిక్ మోటార్లు, పంపుసెట్లు కూడా సప్లయి చేస్తున్నాము.

బూటకపు ఏజంట్లవల్లను, మాయదారి కంపెనీల వల్లను మోసపోకండి. సరాసరి మాతో వ్యవహరించండి.

వివరాలకు వ్రాయండి లేదా విచ్చేయండి:



శ్రీ బాలాజీ మిల్ స్టోర్స్,

145/ఏ, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్-3.

ఫోన్లు: ఆఫీసు: 77327 నివాసం: 78103

ARTEX

''అలా మాట్లాడగలిగితే ఎప్పుడో బాగుండేది!'' కంపంతో చేయి కదుల్చుకుంటూ గదిలోకి వచ్చాడు.

సిగరెట్ అంటించి రింగులుగా పొగ వదులుతూ ఆలోచించసాగాడు.

పాల గ్లాసుతో నిర్మల వచ్చింది.

''మా ఆయనకు సిగరెట్ అంటే చచ్చేంత కోపం!''

''మా వారు సిగరెట్లు కాల్చరు. ఆయన కాలిస్తే చూడాలని ఉండేది.''

పొగ వదిలాడు నిర్మల మీదకు.

''ఇప్పుడా మాటలు దేనికి? చిన్న పిల్లాడిలా ఏమిటీ చిలిపితనం!''

''నీ దగ్గర ఎప్పుడూ చిలిపివాడినేగా!''

''రావ్! ఆఖరిసారిగా నిజం చెప్పు! ఆ రోజు నువ్వు హోటల్లో చేసిన వాగ్దానం...''

''అదే అడుగుతున్నాను.''

ఇద్దరి కళ్ళూ కలుసుకున్నాయి.

మాటలకు కరువు వచ్చింది.

నిర్మలరావు భుజం మీద తల ఆన్చి, ''నిన్ను వదిలి ఉండలేను, రావ్! ప్లీజ్! ఇక్కడే ఉండిపో!'' అంది.

''నిజం అంటే, నిర్మలా! మనిద్దర్ని ఇంక ఎవ్వరూ వేరు చేయలేరు. నువ్వు కనిపిస్తావో, లేదోనని ...''

ఇద్దరూ ఒకరి నొకరు చూసుకో సాగారు.

రావు వేళ్ళ మధ్య సిగరెట్ కాలి చురుక్కుమంది.

''నేను వచ్చేసరికి నీ పెళ్ళి అయిందని విన్నాను.

భూమి తల్లక్రిందులైంది. ఒకసారి ప్రళయం రాకూడదా అనిపించింది. వెళ్ళి పోయాను. పిచ్చిగా తిరిగాను. కసి ఆవరించింది. ఎన్నో కష్టాలుపడి ఎట్టకేలకు ఆఫీసరైనాను — నీవులేని లోటు క్షణం నన్ను ఆవరించింది. అహర్నిశలు ఆఫీసును అంటిపెట్టుకున్నాను. తీరిక లేకుండా గడిపాను. ఏ యువతి యువకుల్ని చూసినా జెలసీతో నా ఒళ్ళు మండేది. ఏం చేయలేక ... నీకోసం వచ్చాను, నిర్మలా ...''

''నువ్వు పూర్తిగా అపార్థం చేసుకున్నావు, రావ్! పెళ్ళి నిశ్చయమైంది తిరుపతిలో. కాని, అక్కడి నుంచి నేను వెళ్ళిపోయాను. ఓ ఫ్రెండ్ ఇంట్లో చాలాకాలం ఉన్నాను. వచ్చేసరికి నీ పెళ్ళి అయిందని విన్నాను. నువ్వు ఎక్కడున్నా నీ దగ్గరికి వద్దామనుకున్నాను. కాని, నీ అడ్రెసు తెలియలేదు. ఓ పర్యాయం నీ ఫోటో పేపర్లో చూశాను. దూరంగా నైనా చూద్దామని వచ్చాను. అప్పుడు ఫారిన్ వెళ్ళిపోయావు. చచ్చిపోదామని ప్రయత్నం చేశాను. విఫలమైపోయింది. ఎట్టకేలకు బ్రతుకుతున్నాను ... చావ లేక ...''

''ఏడుస్తున్నావ్ నిర్మలా! ఏడవకు. నవ్వు. నీకోసం వచ్చాను. మన మధ్య వచ్చిన అనుమానాలు తొలిగాయి. ఇక అన్నీ వెన్నెల రోజులు!''

ఎన్నో రోజుల తరవాత ఇద్దరు మమతలు మనస్సులనిండా నింపుకుని ఆప్యాయంతో ఒకరి ఒళ్ళో ఒకరు...

రావు నిర్మల జుట్టు నిమురుతూ...

ఆకాశాన చంద్రుడు మబ్బుల్లో దూరాడు.

ఎన్నో వసంతాల విరహం ఆ ఆనందం పంచుకోవాలని ఒకరి కళ్ళలోకి ఒకరు చూస్తూ... ★



నిరీక్షణ

నవీన్‌కుమార్ కైలాస్ (సికిందరాబాద్)

